ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దినపత్రిక

| సంపటి : 3 | సంచిక :331 | హైదరాబాద్ | గురువారం | సెప్టెంబర్ 24 2026 | పేజీలు : 4 వేల : 2/ |
|---|---|---|---|---|---|

Published From:Telangana & Andrapradesh,Hyderabad & Vijayawada.Editar:G.Srinivas,epaper.manaprajaprathinidhi,com.

# ఆన్లైన్ స్లాట్ బుకింగ్ అయిన లంచాల వ్యవహారం

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో




●పైసలిస్తేనే ఫైలు కదులుతుందా–..?
●మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి మయం ,?
●రిజిస్ట్రేషన్‌కు ఒకొక్క దానికి ఒకోక్కో రేటు..!
●డాక్యుమెంట్ రైటర్లే మధ్యవర్తులా..?
●పెన్సిల్ తో కోడ్ ఉంటేనే సంతకాలా..?
●మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలపై ఆరోపణల వెల్లువ!
●ఆన్‌లైన్ స్లాట్.. ఆన్‌లైన్ చెల్లింపులు..!
●అయినా లంచాల దందా ఆగలేదంటున్న క్రయ విక్రయదారులు
●ప్రభుత్వ భూములకు రిజిస్ట్రేషన్లా..?
●కీసర మండలం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంపై సంచలన ఆరోపణలు!




(తెలంగాణ స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం):మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నిఘాలో భాగంగాప్రభుత్వం రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆన్‌లైన్ విధానంలోకి తీసుకువచ్చినా.. క్షేత్రస్థాయిలో మాత్రం లంచాల బెడద తగ్గడం లేదంటూ కీసర మండలం ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో డబ్బులు ఇవ్వనిదే చిన్నపాటి రిజిస్ట్రేషన్ పని కూడా ముందుకు సాగడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.రిజిస్ట్రేషన్ కోసం వచ్చే ప్రతి డాక్యుమెంట్‌కు ఒక్కో రేటు నిర్ణయించి వసూళ్లు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. డాక్యుమెంట్ రైటర్ల ద్వారా వ్యవహారం నడుస్తోందని.. వారి ద్వారా ముడుపులు చెల్లిస్తేనే కొన్ని పనులు సులభంగా పూర్తవుతున్నాయని పలువురు బహిరంగంగా ఆరోపిస్తున్నారు.?సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో కొన్ని డాక్యుమెంట్లపై పెన్సిల్‌తో రాసే ప్రత్యేక గుర్తులు లేదా కోడ్‌ల ఆధారంగానే సంబంధిత అధికారులు సంతకాలు చేస్తున్నారంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. ?నేరుగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి పని చేయించుకోవడం కష్టంగా మారిందని.. మధ్యవర్తుల ద్వారా వెళ్తేనే పనులు సజావుగా జరుగుతున్నాయని పలువురు అంటున్నారు.:!మరోవైపు ఓ ఉద్యోగి లంచం మొత్తాన్ని నేరుగా చెప్పకుండా క్యాలిక్యులేటర్‌లో అంకెలు టైప్ చేసి చూపిస్తున్నారన్న ఆరోపణలు కూడా స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.నాన్ లే అవుట్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లపైనా ఆరోపణలు,కీసర మండలం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇటీవల నాన్ లే అవుట్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. ?కొన్ని సందర్భాల్లో నిబంధనలకు సంబంధించిన అంశాలను పక్కన పెట్టి రిజిస్ట్రేషన్లు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.!ఇక ప్రభుత్వ భూములు, వివాదాస్పద భూములకు సంబంధించి కూడా అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.కొద్ది రోజుల క్రితం కీసర మండలం సమీపంలోని ప్రభుత్వ భూమికి సంబంధించిన రిజిస్ట్రేషన్ వ్యవహారంలో భారీగా ముడుపులు చేతులు మారాయన్న సమాచారం స్థానికంగా చర్చకు వచ్చింది. ?అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది.విలువైన భూములు.. భారీగా ముడుపుల ఆరోపణలు మండల పరిధిలోనిచుట్టుపక్కల భూముల విలువ భారీగా పెరగడంతో రిజిస్ట్రేషన్ వ్యవహారాలు కీలకంగా మారాయి. చిన్న చిన్న సాంకేతిక కారణాలతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయిన డాక్యుమెంట్లను భారీ మొత్తాలు తీసుకుని క్లియర్ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.:!ఒక్కో డాక్యుమెంట్‌కు ఒక్కో రేటు.. రోజుకు ఎన్ని రిజిస్ట్రేషన్లు జరిగితే అంత మొత్తంలో వసూళ్లు అన్నట్లుగా వ్యవహారం సాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఆన్‌లైన్ విధానం ఉన్నా.. మధ్యవర్తుల చుట్టూనే వ్యవహారం?రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పారదర్శకత కోసం ప్రభుత్వం ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్, అప్లికేషన్ ఫీజు, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల చెల్లింపులను ఆన్‌లైన్‌లోనే చేసే అవకాశం కల్పించింది.అయితే ఆన్‌లైన్ వ్యవస్థ అందుబాటులో ఉన్నప్పటికీ.. డాక్యుమెంట్ రైటర్ల ప్రమేయం లేకుండా రిజిస్ట్రేషన్ చేయించుకోవడం కష్టంగా ఉందని ప్రజలు వాపోతున్నారు.,?దీంతో ప్రభుత్వం తీసుకొచ్చిన ఆన్‌లైన్ విధానం లక్ష్యం ఏమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీబీ దాడులు.. అయినా మారని పరిస్థితి?సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి సబ్‌రిజిస్ట్రార్‌తో పాటు డాక్యుమెంట్ రైటర్లపై చర్యలు తీసుకోవాలి ప్రస్తుతం మళ్లీ లంచాల ఆరోపణలు తెరపైకి రావడం చర్చనీయాంశంగా మారింది.ఏసీబీ దాడులు జరుగుతున్నా.. అధికారుల వ్యవహారశైలిలో మార్పు రావడం లేదంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న వ్యవహారాలపై సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. వేచి చూడండి అతి త్వరలో మీ ముందుకు మరో సంచలనాత్మక కథనంతో మీ మా మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో



ప్రశ్నించడం కోసం...?
RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దినపత్రిక

| సంపటి : 3 | సంచిక :331 | హైదరాబాద్ | గురువారం | సెప్టెంబర్ 24 2026 | పేజీలు : 4 వేల : 2/ |
|---|---|---|---|---|---|

Published From:Telangana & Andrapradesh,Hyderabad & Vijayawada.Editar:G.Srinivas,epaper.manaprajaprathinidhi,com.

- తగ్గుతున్న జల వనరులు
- పెరుగుతున్న అవసరాలతో ఒత్తిడి
- పంపిణీ విధానాలపై వివాదాలు
- శాశ్వత పరిష్కారాల కోసం ఎదురుచూపులు



# నీటి కొరతతో ముదురుతున్న విభేదాలు

సెప్టెంబర్ 22 (మనప్రజాప్రతినిధి) దేశంలో నీటి వనరులపై ఒత్తిడి రోజురోజుకు పెరుగుతోంది. జనాభా విస్తరణ, వ్యవసాయ అవసరాలు, పారిశ్రామిక వినియోగం, పట్టణీకరణ వంటి కారణాలతో నీటి డిమాండ్ గణనీయంగా పెరుగుతుండగా అందుబాటులో ఉన్న జల వనరులు మాత్రం పరిమితంగానే ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో నదీజలాల పంపిణీ, జలాశయాల వినియోగం, నీటి కేటాయింపుల అంశాలపై ప్రాంతాల మధ్య విభేదాలు ముదురుతున్నాయి. నీటి కొరత తీవ్రత పెరుగుతున్న కొద్దీ ఈ సమస్య మరింత సంక్లిష్టంగా మారుతోంది. వర్షపాతం అసమానంగా కురవడం, వరుసగా ఏర్పడుతున్న వాతావరణ మార్పులు, భూగర్భ జలాల అధిక వినియోగం వంటి కారణాలు జల లభ్యతపై ప్రభావం చూపుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో తాగునీరు, సాగునీటి అవసరాలు తీర్చడమే సవాలుగా మారుతోంది. ఫలితంగా అందుబాటులో ఉన్న నీటి వాటాపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. జల వనరుల నిర్వహణలో సమన్వయం లోపించడం కూడా వివాదాలకు కారణమవుతోంది.వ్యవసాయ రంగం దేశంలో అత్యధిక నీటిని వినియోగించే రంగంగా ఉంది. పంటల సాగు విస్తరణతో పాటు నీటి అవసరాలు పెరుగుతున్నాయి. మరోవైపు పట్టణ ప్రాంతాల్లో జనాభా పెరుగుదలతో తాగునీటి డిమాండ్ కూడా అధికమవుతోంది. పరిశ్రమల అవసరాలు కూడా జల వనరులపై అదనపు భారం మోపుతున్నాయి. ఈ పరిస్థితుల్లో పరిమిత వనరులను సమర్థంగా వినియోగించాల్సిన అవసరం మరింత పెరిగింది. నిపుణుల అభిప్రాయం ప్రకారం భవిష్యత్తులో నీటి సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది. వాతావరణ మార్పుల ప్రభావంతో వర్షపాతం విధానాలు మారడం, కరువు పరిస్థితులు పెరగడం, భూగర్భ జలాలు తగ్గిపోవడం వంటి 2

## పల్లె ప్రజలకు ఆయుర్వేదం చేరాలి మంత్రి

- జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ఉచిత శిబిరం
- ములుగు ఆసుపత్రిలో కార్యక్రమాన్ని ప్రారంభించిన సీతక్క
- ఏటూరునాగారం ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు
- ప్రజలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యం




2

## పాలమూరుకు జలాలపై....
## కర్ణాటక సీఎం కీలక హామీ

- ఆల్మట్టి నుంచి జూరాలకు నీటి విడుదలకు సానుకూల స్పందన
- కర్ణాటక సీఎంతో తెలంగాణ ప్రతినిధుల బృందం భేటీ
- సాగు తాగునీటి అవసరాలను వివరించిన మంత్రులు
- అధికారులకు వెంటనే చర్యల ఆదేశాలు




2

## ఫ్రాన్స్‌లో వరుణ విన్యాసాలకు త్రిశూల్

- భారత్‌ఫ్రాన్స్ నౌకాదళాల సంయుక్త విన్యాసాలు
- టౌలాన్ నౌకాశ్రయానికి చేరుకున్న ఐఎన్ఎస్ త్రిశూల్
- సముద్ర భద్రతలో పరస్పర సహకారానికి ప్రాధాన్యం
- ద్వైపాక్షిక సంబంధాల బలోపేతమే లక్ష్యం



2

## రాహుల్ హెచ్చరికతో ముదురుతున్న సర్ వివాదం

- ఓటర్ల జాబితా సవరణపై ఎన్నికల సంఘానికి తీవ్ర హెచ్చరిక
- 'ఓటు చోరీ' ప్రజాస్వామ్యానికి ప్రమాదమని వ్యాఖ్య
- కమిషనర్ల భిన్నాభిప్రాయాలపై కథనం కలకలం
- సర్ ప్రక్రియ నిలిపివేయాలని కాంగ్రెస్ డిమాండ్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23 (మనప్రజాప్రతినిధి) ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై దేశవ్యాప్తంగా చర్చ కొనసాగుతున్న సమయంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎన్నికల సంఘంపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఓటర్ల జాబితా నిర్వహణలో జరుగుతున్న పరిణామాలపై ఆందోళన వ్యక్తం చేస్తూ ఎన్నికల అధికారులకు కఠిన



2

## భారత్-యూరోపియన్ యూనియన్ సహకారంపై చర్చలు

- పారిశ్రామికాభివృద్ధి, స్వచ్ఛ ఇంధనంపై కీలక సమావేశం
- యూరోపియన్ పార్లమెంట్ ప్రతినిధులతో కుమారస్వామి భేటీ
- విద్యుత్ వాహనాలు, హరిత పరిశ్రమలపై దృష్టి
- భారత్‌ఈయూ వ్యూహాత్మక భాగస్వామ్యానికి మరింత బలం



2

# సికింద్రాబాద్ మెట్రోలో భద్రతా మాక్ డ్రిల్

- అత్యవసర పరిస్థితులపై సన్నద్ధత పరీక్ష
- ప్రయాణికుల భద్రతపై ప్రత్యేక సమీక్ష
- స్టేషన్ పరిసరాల్లో తనిఖీలు నిర్వహణ
- భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

సికింద్రాబాద్, సెప్టెంబర్ 23 (మనప్రజాప్రతినిధి) ప్రయాణికుల భద్రతను మరింత బలోపేతం చేయడం, అత్యవసర పరిస్థితుల్లో స్పందన సామర్థ్యాన్ని అంచనా వేయడం లక్ష్యంగా సికింద్రాబాద్ ఈస్ట్ మెట్రో స్టేషన్‌లో బుధవారం ఉదయం భద్రతా మాక్ డ్రిల్ నిర్వహించారు. భద్రతా సిబ్బంది, పోలీసు అధికారులు, సంబంధిత విభాగాల సమన్వయంతో ఈ విన్యాసం చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరిగినా తక్షణ చర్యలు తీసుకునే విధానాలను ఈ సందర్భంగా పరిశీలించారు. మాక్ డ్రిల్‌లో భాగంగా మెట్రో స్టేషన్ ఆవరణతో పాటు పరిసర ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ప్రయాణికుల రాకపోకలు జరిగే ప్రాంతాలు, ప్రవేశ ద్వారాలు, నిరీక్షణ ప్రదేశాలు, భద్రతా తనిఖీ కేంద్రాలను పరిశీలించి భద్రతా ప్రమాణాలను సమీక్షించారు. అనుమానాస్పద వస్తువులు లేదా పరిస్థితులను గుర్తించే విధానాలపై సిబ్బందికి సూచనలు అందించారు.అత్యవసర పరిస్థితుల్లో వివిధ శాఖల మధ్య సమన్వయం ఎంత సమర్థంగా ఉందో అంచనా వేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ప్రమాదకర పరిస్థితి తలెత్తిన 3



# నీటి కొరతతో ముదురుతున్న విభేదాలు



మొదటి పేజీ తరువాయి

అంశాలు జల భద్రతకు సవాళ్లుగా మారుతున్నాయి. అందువల్ల తక్షణ ప్రయోజనాల కంటే దీర్ఘకాలిక ప్రణాళికలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. నీటి వివాదాలకు శాశ్వత పరిష్కారం కోసం సమగ్ర జల విధానాలు, ఆధునిక నీటి నిర్వహణ పద్ధతులు, వర్షపు నీటి సంరక్షణ, నీటి పొదుపు సాంకేతికతలు కీలకంగా మారాయి. పరస్పర సహకారం, శాస్త్రీయ అధ్యయనాలు, పారదర్శక విధానాలతోనే ఈ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. నీరు కేవలం సహజ వనరు మాత్రమే కాకుండా దేశ అభివృద్ధికి, ఆహార భద్రతకు, ప్రజల జీవనానికి మూలాధారమనే విషయాన్ని గుర్తించి సమిష్టి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని వారు పేర్కొంటున్నారు. నీటి కొరత నేపథ్యంలో పెరుగుతున్న విభేదాలు భవిష్యత్తు తరాలకు హెచ్చరికగా మారాయి. జల వనరుల పరిరక్షణ, సమర్థ వినియోగం, సమన్వయపూర్వక పంపిణీ ద్వారా మాత్రమే ఈ సవాలును అధిగమించవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమం, వ్యవసాయ భద్రత కోసం నీటి నిర్వహణకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైంది.

# పల్లె ప్రజలకు ఆయుర్వేదం చేరాలి మంత్రి



మొదటి పేజీ తరువాయి

ములుగు, సెప్టెంబర్ 23 (మనప్రజాప్రతినిధి) ఆయుర్వేద వైద్య సేవలను పల్లె ప్రజలకు మరింత చేరువ చేయాల్సిన అవసరం ఉందని మంత్రి సీతక్క అన్నారు. 11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా బుధవారం ములుగు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయుర్వేద వైద్య విధానం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. ఆయుర్వేదం భారతీయ సంప్రదాయ వైద్య విధానమని, సహజ చికిత్సా విధానాల ద్వారా ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తోందని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. ఆరోగ్య పరిరక్షణలో నివారణకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం ఆయుర్వేద ప్రత్యేకత అని వివరించారు. ఏటూరునాగారం ఆయుర్వేద ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల మెరుగుదలతో పాటు వైద్య సేవల విస్తరణకు కృషి చేస్తామని చెప్పారు. ప్రజలకు మెరుగైన చికిత్స అందేలా అవసరమైన వనరులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఉచిత ఆరోగ్య శిబిరంలో పాల్గొన్న వైద్యులు ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు అందించారు. వివిధ రకాల ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించడంతో పాటు ఆయుర్వేద చికిత్సా విధానాల గురించి వివరించారు. శిబిరానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై సేవలను వినియోగించుకున్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్య శిబిరాలు ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా సంప్రదాయ వైద్య విధానాలపై ప్రజల్లో మరింత అవగాహన పెరిగిందని అధికారులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆయుర్వేద సేవలను విస్తరించేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ప్రజలకు మరింత ప్రయోజనం చేకూరుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పాలమూరుకు జలాలపై....కర్ణాటక సీఎం కీలక హామీ



బెంగళూరు, సెప్టెంబర్ 23 (మనప్రజా ప్రతినిధి) అంతర్‌రాష్ట్ర జలాల సమస్యల పరిష్కారం, ఉమ్మడి పాలమూరు జిల్లాలో నెలకొన్న నీటి ఎద్దడిని అధిగమించే లక్ష్యంతో తెలంగాణ ప్రతినిధుల బృందం కర్ణాటకలో కీలక సమావేశం నిర్వహించింది. మంత్రులు వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు నేతృత్వంలోని బృందం కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను మరోసారి కలిసి ఆల్మట్టి జలాశయం నుంచి జూరాల ప్రాజెక్టుకు నీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేసింది. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో పాలమూరు ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించింది. సమావేశంలో తెలంగాణ ప్రతినిధులు ఇప్పటికే సమర్పించిన వినతి పత్రాన్ని ప్రస్తావిస్తూ ఉమ్మడి పాలమూరు జిల్లాలో సాగు నీరు, తాగునీటి అవసరాలు అత్యవసరంగా ఉన్నాయని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, పంటలు నీటి కొరతతో నష్టపోతున్నాయని వివరించారు. ప్రజల జీవనాధారాన్ని కాపాడేందుకు తక్షణ చర్యలు అవసరమని పేర్కొన్నారు. పాలమూరు జిల్లాలోని చెరువులు, కాలువలు, జలాశయాల్లో నీటి నిల్వలు గణనీయంగా తగ్గిపోయిన విషయాన్ని తెలంగాణ మంత్రులు కర్ణాటక ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నీటి కొరత కొనసాగితే వ్యవసాయ రంగంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని వివరించారు. ఈ పరిస్థితిని మానవతా దృక్పథంతో పరిశీలించాలని కోరారు. సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు కూడా ప్రజల కష్టాలను వివరించారు. సరిహద్దు ప్రాంతాల్లో నీటి అవసరాలు అధికంగా ఉన్నాయని, తక్షణ ఉపశమనం కోసం ఆల్మట్టి నుంచి జూరాలకు నీటి విడుదల అత్యంత అవసరమని తెలిపారు. రాష్ట్రాల మధ్య సహకార భావనతో సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రతినిధుల విన్నపంపై కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. పాలమూరు ప్రాంత పరిస్థితులను అర్థం చేసుకున్న ఆయన నీటి విడుదల అంశాన్ని అత్యవసరంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రాల మధ్య సత్సంబంధాలను కొనసాగిస్తూ ప్రజల అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించినట్లు తెలిసింది. నీటి విడుదలపై వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను డీకే శివకుమార్ ఆదేశించినట్లు సమావేశం అనంతరం తెలంగాణ ప్రతినిధులు వెల్లడించారు. ఈ నిర్ణయం అమలులోకి వస్తే ఉమ్మడి పాలమూరు జిల్లాలో సాగు, తాగునీటి అవసరాలకు గణనీయమైన ఉపశమనం లభించే అవకాశం ఉందని స్థానిక ప్రజలు, రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఫ్రాన్స్‌లో వరుణ విన్యాసాలకు త్రిశూల్



మొదటి పేజీ తరువాయి

టౌలాన్, సెప్టెంబర్ 23 (మనప్రజాప్రతినిధి) భారత నౌకాదళానికి చెందిన ఐఎన్‌ఎస్ త్రిశూల్ యుద్ధ నౌక ఫ్రాన్స్‌లోని టౌలాన్ నౌకాశ్రయానికి చేరుకుంది. భారత్, ఫ్రాన్స్ నౌకాదళాల మధ్య నిర్వహించనున్న 24వ విడత 'వరుణ' ద్వైపాక్షిక సముద్ర విన్యాసాల్లో పాల్గొనేందుకు ఈ నౌక సెప్టెంబర్ 22న అక్కడికి చేరినట్లు అధికారులు వెల్లడించారు. ఈ విన్యాసాలు ఇరు దేశాల నౌకాదళాల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయనున్నాయి. 'వరుణ' విన్యాసాలు భారత్‌ఫ్రాన్స్ రక్షణ సహకారంలో కీలక భాగంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో నౌకాశ్రయ స్థాయిలోనూ, సముద్రంలోనూ పలు వృత్తిపరమైన కార్యకలాపాలు నిర్వహించనున్నారు. ఆధునిక సముద్ర భద్రతా సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ఇరు దేశాల నౌకాదళాల సిబ్బంది పరస్పర అనుభవాలను పంచుకోవడం, వ్యూహాత్మక విధానాలపై అవగాహన పెంపొందించుకోవడం ఈ విన్యాసాల ప్రధాన ఉద్దేశంగా ఉంది. సముద్ర భద్రత, పర్యవేక్షణ, శోధనరక్షణ చర్యలు, సంయుక్త కార్యకలాపాల నిర్వహణ వంటి అంశాల్లో పరస్పర సహకారాన్ని మరింత మెరుగుపరచనున్నారు. ఇండోఫ్రెంచ్ సముద్ర సహకారాన్ని మరింత విస్తరించేందుకు ఈ పర్యటన దోహదపడుతుందని నౌకాదళ వర్గాలు తెలిపాయి. హిందూ మహాసముద్ర ప్రాంతంలో శాంతి, స్థిరత్వం, భద్రత కోసం ఇరు దేశాలు కలిసి పనిచేస్తున్నాయని పేర్కొన్నాయి. వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంలో ఈ విన్యాసాలు కీలక పాత్ర పోషిస్తాయని వెల్లడించాయి. ప్రపంచవ్యాప్తంగా సముద్ర మార్గాల భద్రతకు ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో ఇలాంటి సంయుక్త విన్యాసాలు ఎంతో కీలకంగా మారాయి. నౌకాదళాల మధ్య పరస్పర అవగాహన, సాంకేతిక నైపుణ్యాల మార్పిడి ద్వారా భవిష్యత్ సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనే సామర్థ్యం పెరుగుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. భారత్‌ఫ్రాన్స్ మధ్య కొనసాగుతున్న బలమైన వ్యూహాత్మక సంబంధాలకు 'వరుణ' విన్యాసాలు మరో నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా ఇరు దేశాల మధ్య రక్షణ, సముద్ర భద్రత, వ్యూహాత్మక సహకారం మరింత బలోపేతం కావడంతో పాటు అంతర్జాతీయ సముద్ర భద్రతకు కూడా సానుకూలంగా దోహదపడనుందని నిపుణులు పేర్కొంటున్నారు.

# భారత్-యూరోపియన్ యూనియన్ సహకారంపై చర్చలు



మొదటి పేజీ తరువాయి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23 (మనప్రజాప్రతినిధి) కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి యూరోపియన్ పార్లమెంట్ పరిశ్రమ, పరిశోధన, ఇంధన కమిటీ ప్రతినిధి బృందంతో న్యూఢిల్లీలో కీలక సమావేశం నిర్వహించారు. భారత్‌యూరోపియన్ యూనియన్ మధ్య పారిశ్రామికాభివృద్ధి, స్వచ్ఛ ఇంధనం, విద్యుత్ వాహనాల ప్రోత్సాహం, పరిశ్రమల్లో కార్బన్ ఉద్గారాల తగ్గింపు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఇరు పక్షాలు పారిశ్రామిక రంగంలో సాంకేతిక సహకారం, పెట్టుబడుల విస్తరణ, నూతన ఆవిష్కరణలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరాన్ని ప్రస్తావించాయి. స్వచ్ఛ ఇంధన వినియోగం పెంపు, హరిత సాంకేతికతల అభివృద్ధి ద్వారా సుస్థిర పారిశ్రామిక వృద్ధిని సాధించవచ్చని అభిప్రాయపడ్డాయి. యూరోపియన్ పార్లమెంట్ ప్రతినిధుల పర్యటన భారత్‌ఈయూ సంబంధాల్లో కీలక సమయంలో జరుగుతోందని కుమారస్వామి పేర్కొన్నారు. 2026 జనవరిలో జరిగిన 16వ భారత్‌యూరోపియన్ యూనియన్ శిఖరాగ్ర సమావేశం అనంతరం ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం అయ్యాయని తెలిపారు. ఆ సమావేశంలో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పంద చర్చలు పూర్తికావడం, సమగ్ర వ్యూహాత్మక కార్యాచరణ ప్రణాళిక ఆమోదం పొందడం ముఖ్యమైన పరిణామాలని వివరించారు. విద్యుత్ వాహనాల తయారీ, బ్యాటరీ సాంకేతికత, పరిశ్రమల్లో శక్తి సామర్థ్య పెంపు వంటి రంగాల్లో పరస్పర సహకార అవకాశాలపై కూడా చర్చ జరిగింది. భవిష్యత్తులో ఈ రంగాల్లో సంయుక్త కార్యక్రమాలు చేపట్టేందుకు ఇరు పక్షాలు ఆసక్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. పరిశ్రమల అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని సమావేశంలో అభిప్రాయం వ్యక్తమైంది. కార్బన్ ఉద్గారాల తగ్గింపు లక్ష్యాల సాధనలో అంతర్జాతీయ సహకారం కీలకమని ప్రతినిధులు పేర్కొన్నారు. సుస్థిర అభివృద్ధి దిశగా భారత్ చేపడుతున్న చర్యలను యూరోపియన్ ప్రతినిధులు అభినందించినట్లు తెలిసింది. ఈ సమావేశం భారత్‌యూరోపియన్ యూనియన్ మధ్య ఆర్థిక, పారిశ్రామిక, సాంకేతిక సహకారాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కీలక అడుగుగా భావిస్తున్నారు. భవిష్యత్తులో పెట్టుబడులు, సాంకేతిక భాగస్వామ్యం, హరిత పరిశ్రమల అభివృద్ధికి ఈ చర్చలు కొత్త అవకాశాలను తెరుస్తాయని అధికారులు పేర్కొన్నారు.

# రాహుల్ హెచ్చరికతో ముదురుతున్న సర్ వివాదం



మొదటి పేజీ తరువాయి

హెచ్చరిక జారీ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమని, దానికి భంగం కలిగించే చర్యలు ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌లో చేసిన పోస్టులో 'ఓటు చోరీ' భారత ప్రజల పట్ల నేరమని, రాజ్యాంగంపై నేరుగా దాడి చేసినట్టేనని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. దీనికి సంబంధించిన ఒక వీడియోను కూడా పంచుకున్నారు. అందులో ఎన్నికల సంఘం అధికారులు తీసుకుంటున్న చర్యలు తప్పని ఆరోపిస్తూ, భవిష్యత్తులో ఈ అంశంపై పూర్తి బాధ్యత నిర్ధారిస్తామని హెచ్చరించినట్లు పేర్కొన్నారు. ఈ వివాదానికి కారణంగా ఒక జాతీయ పత్రిక ప్రచురించిన పరిశోధనాత్మక కథనం నిలిచింది. గత పది నెలల కాలంలో ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి పలు నిర్ణయాలపై కనీసం పద్నాలుగు సందర్భాల్లో అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు ఆ కథనం వెల్లడించింది. కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల పేర్ల తొలగింపు, డేటాబేస్ నిర్వహణ వంటి అంశాలపై విభిన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయని అందులో ప్రస్తావించబడింది. అయితే ఈ కథనంలోని ఆరోపణలను ఎన్నికల సంఘం తిరస్కరించింది. కమిషనర్లు కొన్ని అంశాలపై సూచనలు, అభిప్రాయాలు తెలియజేసినా అధికారికంగా ఎలాంటి భిన్నాభిప్రాయాలు నమోదు కాలేదని స్పష్టం చేసింది. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంతో పాటు ఇతర నిర్ణయాలన్నీ ముగ్గురు ఎన్నికల కమిషనర్ల ఏకగ్రీవ ఆమోదంతోనే తీసుకున్నట్లు వెల్లడించింది. ఎన్నికల సంఘం వివరణతో వివాదం మరింత రాజకీయ రంగు పులుముకుంది. ఒకవైపు ప్రతిపక్షాలు ప్రక్రియపై అనుమానాలు వ్యక్తం చేస్తుండగా, మరోవైపు ఎన్నికల సంఘం అన్ని చర్యలు నిబంధనలకు అనుగుణంగానే కొనసాగుతున్నాయని చెబుతోంది. దీంతో ఓటర్ల జాబితా సవరణ అంశం జాతీయ రాజకీయాల్లో ప్రధాన చర్చాంశంగా మారింది. ఇదిలా ఉండగా కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరం కూడా ఈ అంశంపై స్పందించారు. ఇటీవలి సంవత్సరాల్లో ఎన్నికల సంఘం తీసుకున్న ప్రధాన నిర్ణయాలన్నింటినీ పార్లమెంటరీ కమిటీతో సమీక్షించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను తక్షణమే నిలిపివేసి పూర్తి పారదర్శకతతో సమీక్ష చేపట్టాలని కోరారు. దీంతో ఈ వ్యవహారంపై రాజకీయ వర్గాల్లో మరింత ఆసక్తి నెలకొంది.

# సికింద్రాబాద్ మెట్రోలో భద్రతా మాక్ డ్రిల్

తరువాయి భాగం




సందర్భంలో ప్రయాణికులను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, ప్రాంతాన్ని నియంత్రణలోకి తీసుకోవడం, సహాయక చర్యలు చేపట్టడం వంటి అంశాలపై విన్యాసాలు నిర్వహించారు. స్పందన సమయాన్ని కూడా అధికారులు పరిశీలించారు. స్టేషన్‌లో అమలవుతున్న భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, భద్రతా తనిఖీ వ్యవస్థల పనితీరును సమీక్షించారు. ప్రయాణికుల భద్రతకు సంబంధించిన అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన చోట మెరుగుదల చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని స్పష్టం చేశారు. మెట్రో సేవలను వినియోగించే వేలాది మంది ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని తరచూ ఇలాంటి మాక్ డ్రిల్లులు నిర్వహించడం అవసరమని అధికారులు తెలిపారు. అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించేలా శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. భద్రతా ప్రమాణాలను మరింత పటిష్టం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలు కూడా భద్రతా అంశాలపై అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అనుమానాస్పద వస్తువులు, వ్యక్తులు లేదా ఘటనలు గమనించిన వెంటనే భద్రతా సిబ్బందికి సమాచారం ఇవ్వాలని కోరారు. మెట్రో ప్రయాణాన్ని మరింత సురక్షితంగా, సౌకర్యవంతంగా మార్చేందుకు పోలీసు శాఖ, మెట్రో అధికారులు సంయుక్తంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.

# ఘనంగా వినాయక నిమజ్జనం



మనప్రజాప్రతినిధి//సెప్టెంబర్ 23 సిద్దిపేట: నంగునూరు మండలం ఖాతా గ్రామంలోని నల్లపోచమ్మ గల్లి యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడి నిమజ్జన కార్యక్రమంలో వంగ రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువత, భక్తులతో కలిసి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖాతా నల్లపోచమ్మ టీం సభ్యులు వినూత్నంగా ఏర్పాటు చేసిన లక్కీ డ్రా కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సిద్దిపేట నియోజకవర్గంలోనే వినూత్నంగా ఆలోచించి, యువతను ప్రోత్సహించేలా ఎలక్ట్రిక్ బైక్‌ను బహుమతిగా ఏర్పాటు చేయడం పట్ల వంగ రాజేశ్వర్ రెడ్డి యువతను అభినందించారు. లక్కీ డ్రా కార్యక్రమాన్ని వంగ రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించగా, లక్కీ డ్రాలో ఆకోజి సంధ్య గారికి ఎలక్ట్రిక్ బైక్ బహుమతిగా దక్కింది. ఈ సందర్భంగా విజేతను వంగ రాజేశ్వర్ రెడ్డి అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, యువత ఇలాంటి సృజనాత్మకమైన, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలకు ముందుకు రావాలని అన్నారు. యువత తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఆన్‌లైన్ బెట్టింగ్, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రీడలు, విద్య, ఉపాధి, సామాజిక సేవ వంటి సానుకూల కార్యక్రమాల వైపు అడుగులు వేయాలని సూచించారు. యువతలో సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించేందుకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని వంగ రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లపోచమ్మ గల్లి యూత్ సభ్యులు, ఖాతా నల్లపోచమ్మ టీం సభ్యులు, యువత, భక్తులు, గ్రామస్థులు సంతోష్ నగర్ సర్పంచ్. గట్ల మల్యాల మాజీ సర్పంచ్ రమేష్ గట్ల మల్యాల మాజీ ఉపసర్పంచ్ ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ) నేరేడుచర్ల మండలం మేడారం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తూ రూ 26.40 కోట్లతో నిర్మించిన నేరేడుచర్ల నుండి దూపాడు వరకు డబల్ రోడ్డును మంత్రి ప్రారంభించారు. అలాగే జానల్ దిన్న గ్రామపంచాయతీ భవనం రూ 33 లక్షలతో నిర్మించిన పనులను కూడా ప్రారంభించారు హుజూర్నగర్ నియోజకవర్గ పరిధిలోని రోడ్ల నిర్మాణ వ్యవస్థకు కొన్ని వేలకోట్ల రూపాయలతో అభివృద్ధిలో పథంలో ఉందన్నారు. రైతుల పంటలను కాపాడేందుకు, రాష్ట్రాల సహకారం కోరుతున్నామని, జూరాల ఆయకట్టు కింద సాగు చేసిన పంటలను రక్షించేందుకు కర్ణాటక నుంచి నీటి విడుదల అంశంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి డి శివ కుమార్ తో చర్చలు జరిపినట్టు వెల్లడించారు. తెలంగాణ విజ్ఞప్తికి ఆయన సానుకూలంగా స్పందించారని,నీటి లభ్యతను పరిశీలించి సహకరించేందుకు హామీ ఇచ్చారని తెలిపారు. వేసవి ఎద్దడిలో తాగునీటి కోసం ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రకృతి వైపరీత్యాల కారణంగా ఏర్పడిన వర్షపాతం లోటును కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంగా చిత్రీకరిస్తూ బి ఆర్ఎస్ నేతలు పలు విన్యాసాలకు పాల్పడుతూ వారు కాంగ్రెస్ ప్రభుత్వం పై చేస్తున్న విమర్శలను మంత్రి ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసం శ్రేయస్సుకోసం కృషి చేస్తుందని ఇది రైతు ప్రభుత్వం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్,జిల్లా ఎస్పీ కే నరసింహ హుజూర్నగర్ ఆర్డిఓ శ్రీనివాసులు మరియు నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్ రెడ్డి, పాలకీడు మాజీ ఎంపీపీ గోపాల్ నాయక్, నేరేడుచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి,మేడారం సర్పంచ్ సత్యనారాయణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు

# వినాయక నిమజ్జనం
# డీజే సౌండ్‌తో యువత సందడి..



కొత్తపేట, మనప్రజాప్రతినిధి, సెప్టెంబరు 23: కొత్తపేట మండలం బిళ్లకుర్రు గ్రామపంచాయతీ పరిధిలోని కముజువారిపాలెంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా ముగిశాయి. తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు ఏకాహ భజన, ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు. అనంతరం టెంకాయలు కొట్టి, భారీ బాణసంచా కాల్చుతూ, పుష్పాలను వెదజల్లుతూ భక్తులు గణనాథుడిపై తమ భక్తిని చాటుకున్నారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై స్వామివారిని కొలువుదీర్చి గ్రామంలోని ప్రతి ఇంటి వద్దకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. డీజే సౌండ్ హోరుతో యువత ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ సందడి చేయగా, కుర్రకారు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా చిందులు వేయడం అందరినీ ఆకట్టుకుంది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగులు పూసుకుంటూ, భజనలు, భక్తిగీతాలు ఆలపిస్తూ వీధివీధినా ఉత్సాహంగా ఊరేగింపులో పాల్గొన్నారు. బుధవారం జోరుగా వర్షం కురుస్తున్నప్పటికీ ఉత్సవాల సందడి ఏమాత్రం తగ్గలేదు. స్వామివారిపై వర్షం పడకుండా గొడుగును నీడగా ఏర్పాటు చేసి భక్తులు నిమజ్జన యాత్రను కొనసాగించారు. అనంతరం అమలాపురంబొబ్బర్లంక ప్రధాన పంట కాలువ వద్ద గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనం చేశారు. జ్యోతిని వెలిగించి అరటితెప్పలో ఉంచి కాలువలో వదిలే సంప్రదాయ కార్యక్రమం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. కోనసీమ గ్రామీణ ప్రాంతాల్లో ప్రధాన పంట కాలువల్లో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయడం తరతరాలుగా కొనసాగుతున్న సంప్రదాయం. భక్తి, గ్రామీణ ఐక్యత, ఉత్సాహంతో కూడిన ఈ ఆచారం కముజువారిపాలెంలో మరోసారి ఘనంగా ఆవిష్కృతమైంది.

# సిద్దిపేట పట్టణ ఆటో యూనియన్ కమిటీ నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగింది



మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక సెప్టెంబర్ 23 సిద్దిపేట:సిద్దిపేట పట్టణంలో మాజీ మంత్రివర్యులు హరీష్ అన్న ఆదేశాల మేరకు బి ఆర్ టి యుజిల్లా అధ్యక్షులు పిండి అరవింద్ ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణ ఆటో యూనియన్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి మంచే నరసింహులు పట్టణ అధ్యక్షులు బాయికాడ శ్రీనివాస్ బీడీ జిల్లా అధ్యక్షులు శోభన్ సంజీవులు దుర్గం శ్రీనివాస్ పాల్గొనడం జరిగినది. గౌరవ అధ్యక్షులు 1 మహమ్మద్ ఉమర్ 2 రాఘవులు3 జీకే యాదగిరి 4 శంకరయ్య అధ్యక్షులు ఆకుల తిరుపతి ఉపాధ్యక్షులు 1 మహమ్మద్ పాషా 2 మహమ్మద్ కరీం 3 మహమ్మద్ సాజిద్ కాలకుంట కాలనీ జర్నల్ సెక్రెటరీ 1 రాజు పాత బస్టాండ్2 నాగరాజ్ డబల్ బెడ్ రూమ్ 3 కర్ణాకర్ THR నగర్4 హరికృష్ణ ఇందిరమ్మ కాలనీ కోశాధికారి1 పరశురాములు ముస్తాబాద్ చౌరస్తా2 లక్ష్మీనారాయణ నాసరపుర 3 సలీం బ్లాక్ ఆఫీస్ చౌరస్తా 4 షాదుల్ చంద్రారెడ్డి హాస్పిటల్ 5 బాబా జాన్ రమాదేవి హాస్పిటల్ సోషల్ మీడియా1 హరీష్ రూలర్ పోలీస్ స్టేషన్ 2 రాగుల నరసింహులు న్యూ బస్టాండ్ 3 రమేష్ లింగారెడ్డిపల్లి సలహాదారులు1 రమేష్ డబల్ బెడ్ రూమ్2 ఆంజనేయులు గవర్నమెంట్ హాస్పిటల్ 3 అజీమ్ ఆనంద దర్శిని హోటల్ బస్టాండ్ 4 ముజీబ్ ఆకాశం హోటల్ 5 మహబూబ్ భారీ మామ్ చౌరస్తా6 మల్లేశం నర్సాపూర్ 7 శ్రీను వేములవాడ కమాన8 మహమ్మద్ యూసుఫ్ ( జంబో ) డబల్ బెడ్ రూమ్

# సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్ల పర్యటన
# భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ మహేష్ బి. గితే



మనప్రజాప్రతినిధి/రాజన్న సిరిసిల్లసెప్టెంబర్, 23: తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈనెల 30వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించనుండటంతో జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. సీఎం పర్యటనను పురస్కరించుకుని బుధవారం జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పోలీస్ ఉన్నతాధి కారులతో కలిసి క్షేత్రస్థాయిలో భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విఐపిల భద్రత, ట్రాఫిక్ నివారణ చర్యలపై ఎస్పీ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. సీఎం దిగే హెలిప్యాడ్ ప్రదేశంతో పాటు వాహనాల పార్కింగ్ స్థలాలను స్వయంగా తనిఖీ చేశారు. వివిఐపి, వీఐపీ ల భద్రతకు ఎలాంటి లోటుపాట్లు రాకుండా చూసుకోవాలని, అలాగే ట్రాఫిక్ మళ్లింపు వల్ల సాధారణ ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ప్రణాళిక సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. సభా ప్రాంగణం, పర్యటన మార్గాల్లో అత్యవసర సేవల నిర్వహణ నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ భద్రతా తనిఖీ కార్యక్రమంలో ఎస్పీ వెంట స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ శ్రీనివాస్, ఆర్ అండ్ బి డీఈ శాంతయ్య, ఎస్ఐలు గణేష్, నాగరాజు, రాజులతో పాటు పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వినాయకుడి వద్ద అన్నప్రసాద వితరణ ప్రారంభించిన కలెక్టర్
## ఉద్యోగులు, సిబ్బందికి స్వయంగా వడ్డించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
## అందరితో కలిసి భోజనం



మనప్రజాప్రతినిధ/రాజన్నసిరిసిల్ల:గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద బుధవారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని భోజన విరామ సమయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, సందర్శకులకు కలెక్టర్ స్వయంగా భోజనం వడ్డించారు. అనంతరం అధికారులు, సిబ్బందితో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, సీపీఓ శ్రీనివాసాచారి, డీడబ్ల్యూఓ లక్ష్మీరాజం, డీఏఓ అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన అధికారి శరత్ బాబు, డీవైఎస్ఓ రాందాస్, కలెక్టరేట్ ఏవో, పర్యవేక్షకులు రాం రెడ్డి, శ్రీకాంత్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

# గంగాధర క్షేత్రంలోని మట్టి గణపతి నిమజ్జనం



మన ప్రజాప్రతినిధి/ మనకొండూరు తేదీ 23 సెప్టెంబర్ :ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గంగాధర క్షేత్రంలో ఏర్పాటు చేసిన నిమజ్జోత్సవం ఘనంగా నిర్వహించారు. పర్యావరణ రక్షణ ధ్యేయంగా మట్టి గణపతితో పాటుగా... పర్యావరణాన్ని కాపాడే విధంగా కేవలం వివిధ రకాల ఆకులతో, పువ్వులతో, వాహనాన్ని అలంకరించి డప్పు చప్పుల నడుమ గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున కోలాటాలు ఆడుతూ.. సాంప్రదాయ బద్ధంగా మంగళ హారతులతో.. ఊరేగింపు నిర్వహించి.. నిమజ్జనం ఉత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట గ్రామ ఉపసర్పంచ్, గంగాధర క్షేత్ర పురోహితులు మూగు నాగు రాజు శర్మ, మారుపాక అనిల్ కుమార్, సాదుల నిరంజన్, అంజాల సతీష్, రోడ్ల సుమన్, అంతటి పరుశురాం, తదితరులు పాల్గొన్నారు.

# నెహ్రూ నగర్‌లో వైభవంగా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు



మనప్రజాప్రతినిధి/రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్,23:పట్టణంలోని నెహ్రూ నగర్‌లో నెహ్రూ యువ మిత్ర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద వినాయక చవితి నవరాత్రి మహోత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఉదయం వేళలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సకల శు భప్రదమైన సామూహిక కుంకుమ పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు మహా అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ వేడుకలకు సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్ర చారి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పండుగలు సమాజంలో సోదరభావం, శాంతిసామరస్యాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. యువత సమాజహితానికి ఉపయోగపడే ఇలాంటి సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం అభినందనీయమని కొనియాడారు. ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, శాంతియుతంగా జరుపుకోవాలని స్థానికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, నెహ్రూ యువ మిత్ర సంఘం ప్రతినిధులు, నిర్వాహకులు మరియు స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# తప్పుల తడకగా స్మార్ట్ రేషన్ కార్డులు

మన ప్రజా ప్రతినిధి కొండపాక/కుక్కునూరు పల్లి మండల్:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం గందరగోళానికి తెర లేపింది. కుకునూర్ పల్లి మండల పరిధిలోని బొబ్బాయిపల్లి గ్రామంలో బుధవారం అధికారులు, ప్రజాప్రతినిధులు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులు కార్డులను పరిశీలించి చూడగ బొబ్బాయిపల్లి గ్రామం పేరు కాస్తా.. కూరెళ్ల గా కన్పించింది. ఇది చూసిన లబ్ధిదారులు ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు. ఇది ముద్రణ లోపమా లేక అధికారుల తప్పిదమా అని గ్రామస్థులు నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలో మొత్తం 400 కార్డులుంటే అన్నీ కార్డులలో కూరెళ్లగానే ముద్రణ జరిగింది. నిర్లక్ష్యంతోనే ఇదంతా జరిగిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




# ఎల్‌నినో ప్రభావం వలన నీటిని పొదుపుగా వాడుకోవాలి



మనప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:కర్ణాటక సీఎం డి.కె. శివకుమార్‌తో మంతనాలుసానుకూల స్పందనసాగు చేసిన పంటలను కాపాడతాం.. వేసవిలో మంచినీటి ఎద్దడి రానివ్వం రూ.26.93 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన రాష్ట్ర పౌరసరఫరాలు మరియు నీటిపారుదల శాఖ మాత్యులు నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న వేళ రైతులకు భరోసా కల్పించాల్సిన ప్రధాన బాధ్యత ప్రభుత్వం ఉన్నదనిరాష్ట్ర పౌరసరఫరాలు మరియు నీటిపారుదల శాఖ మాత్యులు నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రకృతి కారణంగా ఏర్పడిన వర్షపాత లోటును కూడా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంగా చిత్రీకరిస్తూ బీఆర్ఎస్ నేతలు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఆయన దుయ్యబట్టారు. రైతుల కష్టాన్ని రాజకీయ పెట్టుబడిగా మార్చుకోవడం బాధ్యతాయుత మైన ప్రతిపక్ష లక్షణం కాదని మండిపడ్డారు. బుధవారం నేరేడుచర్ల మండలం మేడారం గ్రామంలో రూ.26.40 కోట్ల వ్యయంతో నిర్మించిన నేరేడుచర్లదూపాడు డబుల్ రోడ్డును మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. అదే కార్యక్రమంలో రూ.20 లక్షలతో నిర్మించిన జానల్‌దిన్నె గ్రామపంచాయతీ భవనం, రూ.33 లక్షలతో నిర్మించిన నేరేడుచర్ల గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించారు. మొత్తం రూ.26.93 కోట్ల అభివృద్ధి పనులను ప్రజలకు అంకితం చేశారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ"ఎల్‌నినో అనేది తెలంగాణలో పుట్టిన పదం కాదు. ప్రపంచవ్యాప్తంగా వాతావరణాన్ని ప్రభావితం చేసే శాస్త్రీయ పరిణామం. పసిఫిక్ మహాసముద్ర ఉపరితల జలాలు సాధారణం కంటే వేడెక్కినప్పుడు ప్రపంచ వాతావరణ నమూనాలు మారుతాయి. భారత రుతుపవనాలపైనా దాని ప్రభావం పడుతుంది. ఈసారి కొన్ని కీలక దశల్లో వర్షపాతం దాదాపు 40 శాతం వరకు తగ్గింది. "ఆకాశంలో ఎల్‌నినో వర్షాలను అడ్డుకుంటే రైతు పొలంలో పంట ఎండిపోతే ప్రభుత్వానికి బాధ కలుగుతుందని, వర్షాలను ఎవరూ స్విచ్ వేసి కురిపించలేరని, అయితే అందుబాటులో ఉన్న ప్రతి నీటి చుక్కనూ కాపాడి ప్రజల అవసరాలకు వినియోగించడం ప్రభుత్వ బాధ్యతని స్పష్టం చేశారు. జలాశయాల్లో ఉన్న నీటిని పొదుపుగా వినియోగిస్తూ సాగు చేసిన పంటలను కాపాడడం, రాబోయే వేసవిలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా చూడడం కోసం ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలతో పనిచేస్తోందన్నారు."సమస్య వచ్చినప్పుడు పరిష్కారాన్ని వెతికేది ప్రభుత్వమని మేము రైతుల పంటలను కాపాడేందుకు నీళ్ల కోసం రాష్ట్రాల తలుపులు తడుతున్నాం. జూరాల ఆయకట్టు కింద సాగు చేసిన పంటలను కాపాడేందుకు కర్ణాటక నుంచి నీటిని విడుదల చేయించే అంశంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్ తో మంతనాలు జరిపినట్లు ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. తనకున్న వ్యక్తిగత స్నేహాన్ని తెలంగాణ రైతుల ప్రయోజనాల కోసం వినియోగించానని చెప్పారు. తెలంగాణ విజ్ఞప్తికి డి.కె. శివకుమార్ సానుకూలంగా స్పందించారని, నీటి లభ్యతను పరిశీలించి సహకరించేందుకు హామీ ఇచ్చారని వివరించారు."మేం కర్ణాటకతో మాట్లాడి నీళ్లు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం, మాకు రాజకీయాల కంటే ప్రజలు, పంటలు ముఖ్యం; ప్రచారం కంటే ప్రజల ప్రాణాలు ముఖ్యం" అని స్పష్టం చేశారు. ఖరీఫ్‌లో రైతులు సాగు చేసిన పంటలను కాపాడేందుకు ప్రభుత్వం సర్వశక్తులూ ఒడ్డుతుందని చెప్పారు. అవసరమైన చోట నీటి విడుదల, ప్రత్యామ్నాయ వనరుల వినియోగం, జలాశయాల సమర్థ నిర్వహణపై నీటిపారుదల శాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. సాగు చేసిన పంటలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనాథలుగా వదిలిపెట్టం. రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది. వేసవిలో ప్రజల గొంతు ఎండకుండా మంచినీటి సరఫరాకు ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందిస్తున్నాం. ప్రకృతిని శాసించలేకపోవచ్చు.. కానీ ప్రజలను కాపాడే బాధ్యత నుంచి ఒక్క అడుగు కూడా వెనక్కి వెళ్లం" అని ప్రకటించారు. హైదరాబాద్‌లో 'ఇన్వెస్ట్ తెలంగాణ' సన్నాహక సమావేశం ఉన్నప్పటికీ నేరేడుచర్లదూపాడు రహదారి ప్రారంభోత్సవానికి ప్రత్యేకంగా హాజరయ్యానని మంత్రి తెలిపారు. ఈ రహదారిని ప్రారంభించడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. నూతన డబుల్ రోడ్డు నిర్మాణంతో నేరేడుచర్లతోపాటు పత్తేపురం, వైకుంఠపురం, రామలక్ష్మీపురం, మేడారం, బక్కయ్యగూడెం, దూపాడు గ్రామాల ప్రజలకు రవాణా సదుపాయాలు గణనీయంగా మెరుగుపడతాయని చెప్పారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ఈ ప్రాంతంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంతో నాకు ఉన్నది కేవలం రాజకీయ సంబంధం కాదుప్రజలతో పెనవేసుకున్న ఆత్మీయ అనుబంధం. మీ శ్రమ, చెమట, ప్రేమ, ఆదరాభిమానాల తోనే నేను ఆరు సార్లు శాసనసభకు, ఒకసారి లోక్‌సభకు ఎన్నికయ్యాను. మీ రుణాన్ని అభివృద్ధితోనే తీర్చుకుంటాను" అని పేర్కొన్నారు. ఇటీవల నిర్వహించిన కోదాడ మెగా జాబ్ మేళా విజయవంతం కావడం ఈ ప్రాంత యువతపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని చెప్పారు."రోడ్లు, భవనాలు నిర్మించడం అభివృద్ధిలో ఒక భాగం. కానీ ఒక యువకుడికి ఉద్యోగం వచ్చి, అతని కుటుంబంలో వెలుగు నిండితే అంతకంటే గొప్ప సంతృప్తి మరొకటి ఉండదు. కోదాడ మెగా జాబ్ మేళా విజయం ప్రజల ప్రభుత్వం ఏ విధంగా పనిచేస్తుందో నిరూపించింది" అని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, రైతుల రక్షణ, యువతకు ఉపాధి, గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కె నరసింహ, హుజుర్నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, మేడారం సర్పంచ్ సత్యనారాయణ, ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# ఎల్లుపేటలో ఘనంగా వినాయక శోభయాత్ర లక్కీ డ్రా విజేతలకు బహుమతులు అందజేత..



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక టేక్మాల్ :టేక్మాల్ మండల పరిధిలోని ఎల్లిపేట గ్రామంలో శ్రీ సిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నారు. ఇందులో భాగంగానే బుధవారం వినాయక మండపం వద్ద వేద బ్రాహ్మణ పండితులచే శ్రీ లక్ష్మీ గణపతి మహా హోమాన్ని భగత్ సింగ్ యూత్ సభ్యులచే ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే విగ్నేశ్వరుని యొక్క లడ్డు ప్రసాదాన్ని వేలం పాటలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రసాదాన్ని దక్కించుకున్నారు. అనంతరం భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లక్కీ డ్రా తీయడం జరిగింది. ఇందులో మొదటి బహుమతి గాను 5 కిలోల ప్రసాదాలడ్డు ఎంపియుపిఎస్ ఎల్లుపేట స్కూల్ యాజమాన్యంని వరించగా, రెండవ బహుమతి ఎలక్ట్రిక్ స్కూటీని ఎల్లుపేట గ్రామానికి చెందిన కుమ్మరి రిత్విక కు అదృష్టంగా వారించింది. లక్కీడ్రా విజేతలకు భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు బహుమతులు అందజేశారు అనంతరం వినాయక శోభయాత్రను గ్రామ పుర వీధిలగుండా గ్రామ చిన్నారులు యువకులు మహిళలు పలు నృత్య ప్రదర్శనలు,కోలాటలతో వినాయక శోభయాత్రలో పాల్గొన్నారు.

# సద్దుల చెరువు వద్ద గణేష్ నిమజ్జన ప్రక్రియ పరిశీలించిన ఎస్పి నరసింహ ఐపిఎస్




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:నిమజ్జన ప్రాంతాల్లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు, బందోబస్తు... ఎస్పి సీసీటీవీ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నిమజ్జనాల ప్రక్రియ–పరిశీలన. గణేష్ నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సద్దుల చెరువు (మినీ ట్యాంక్ బండ్) వద్ద జరుగుతున్న గణేష్ విగ్రహాల నిమజ్జన ప్రక్రియను జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. నిమజ్జనాల సందర్భంగా ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల కమాండ్ కంట్రోల్ వ్యవస్థను పరిశీలించిన నిమజ్జన ప్రాంతంలోని మూడు క్రేన్ల వద్ద కొనసాగుతున్న నిమజ్జన ప్రక్రియను పరిశీలించారు. నిమజ్జనాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమం అత్యంత ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా నిరంతరం పర్యవేక్షించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అప్రమత్తంగా ఉండాలని సంబంధిత పోలీసు అధికారులకు ఎస్పీ సూచించారు. సీసీటీవీ కెమెరాల ద్వారా నిమజ్జన ప్రాంతంలోని పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం నిమజ్జన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభా వేదిక ద్వారా ప్రాంగణంలో భద్రత పరిశీలించి భక్తులు, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులను ఉద్దేశించి మాట్లాడారు, నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా నిర్వహించినట్లుగానే నిమజ్జన కార్యక్రమాన్ని కూడా అందరూ సహకారంతో, శాంతియుతంగా ముగించుకోవాలని కోరారు. ప్రత్యేకంగా పిల్లలు, మహిళలు, వృద్ధులు మరియు పెద్దలు నీటిలోకి దిగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు వచ్చే ఉత్సవ కమిటీలు, భక్తులు పోలీసు మరియు ఇతర శాఖల అధికారులకు సహకరించాలని, నిమజ్జన ప్రక్రియ పూర్తయ్యే వరకు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలకు పాల్పడవద్దని ఎస్పీ కోరారు. ఎస్పితో పాటు డీఎస్పీ ప్రసన్న కుమార్, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్ తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ను అందజేసిన బిజెపి నాయకులు



మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట, సెప్టెంబర్ 23:, చేగుంట మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ఆదేశాల . గ్రామానికి చెందిన బండారి పద్మ అనారోగ్య చికిత్స నిమిత్తం మంజూరైన రూ. 20,500 విలువ గల చెక్కును బీజేపీ నాయకులు బాధితురాలికి అందజేశారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇన్‌ఛార్జ్ రావుల రమేష్, సీనియర్ నాయకులు మంద బాల్ చందర్, కటికె హరిశంకర్, శంభుని వేణు, చిన్నషన రమేష్, సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ తిగుళ్ల నాగరాజు (బాహుబలి), బూత్ అధ్యక్షులు శంభుని స్వామి, చిగుళ్ల ప్రశాంత్, వడ్డే నవీన్, నాయకులు పార్శి నాగరాజు, బోయిని వెంకటి, ఉప్పరి మురళి, తలారి శ్రీశైలం, తలారి భూపాల్ మరియు గ్రామస్తులు తోట స్వామి, తిగుళ్ల విఠల్, బోయిని కిషన్, చాకలి యాదగిరి, బోయిని సిద్దయ్య, కరసాయని ఎల్లం, మంద సత్యం, మంగలి శ్రీను, అంబర్కానీ రమేష్, బండారి వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ థర్మల్ పవర్ స్టేషన్‌ను సందర్శించనున్న ఎమ్మెల్యే పల్లా



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజకవర్గం: జనగామ నియోజకవర్గం. తెలంగాణ థర్మల్ పవర్ స్టేషన్లలో జరు గుతున్న పరిణామాలపై నిజానిజాలు తేల్చేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ఆరు బృందాలు రేపు వివిధ పవర్ స్టేషన్లను సందర్శించ నున్నాయి ఇందులో భాగంగా జనగా మ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,రేపు (గురువారం) మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు,సత్యవతి రాథోడ్‌లతో కలిసి భూపాలపల్లి జిల్లా లోని కాకతీయ థర్మల్ పవర్ స్టేషన్‌ను సందర్శించనున్నారు. పవర్ స్టేషన్‌లోని పరిస్థితులను పరిశీలించి,వాస్తవాలను తెలుసుకోనున్నారు.

# విద్యార్థులకు పాఠాలు బోధించిన గ్రామ సర్పంచ్



మన ప్రజాప్రతినిధి దినపత్రిక,కొమురవెల్లి, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.పాఠశాల అభివృద్ధి అంటే కేవలం భవనాలు,మౌలిక వసతులు మాత్రమే కాదని.. విద్యార్థుల అభ్యసన స్థాయిని పెంపొందించడంలోనూ ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఎంతో కీలకమని చాటి చెప్పేలా గ్రామ సర్పంచ్,ఎనమిదవ తరగతి విద్యార్థులకు స్వయంగా పాఠాలు బోధించారు.పాఠశాలను సందర్శించిన సర్పంచ్,కొద్దిసేపు ప్రజాప్రతినిధి బాధ్యతలను పక్కనపెట్టి గురువు పాత్రను స్వీకరించి విద్యార్థులతో మమేకమయ్యారు.తరగతి గదిలో విద్యార్థుల మధ్య నిలబడి పాఠ్యాంశాలను ఆసక్తికరంగా వివరిస్తూ,ప్రశ్నలు అడుగుతూ,వారి సమాధానాలను తెలుసుకున్నారు.స్మార్ట్ బోర్డును వినియోగిస్తూ డిజిటల్ పద్ధతిలో బోధన చేయడం విద్యార్థుల్లో ప్రత్యేక ఆసక్తిని కలిగించింది. పుస్తకాల్లోని పాఠాన్ని కేవలం చదివించడమే కాకుండా,విద్యార్థులు ఆలోచించేలా,ప్రశ్నించేలా,అర్థం చేసుకునేలా సర్పంచ్,బోధన కొనసాగించారు.ఈ సందర్భంగా సర్పంచ్,మాట్లాడుతూ,మన గ్రామ భవిష్యత్తు మన పాఠశాలల్లోనే తయారవుతుంది.నేటి విద్యార్థులే రేపటి సమాజ నిర్మాతలు.వారి విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలి అని అన్నారు.సర్పంచ్,స్వయంగా తరగతి గదిలో పాఠాలు బోధించడంతో విద్యార్థుల్లో ఉత్సాహం నెలకొంది. ప్రజాప్రతినిధులు పాఠశాలలతో అనుసంధానమై విద్యార్థుల అభ్యసన ప్రక్రియలో భాగస్వాములు కావడం పాఠశాల విద్యకు మరింత బలాన్ని చేకూరుస్తుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# నిమజ్జన ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అధికారులు పోలీసుల నిరంతర పర్యవేక్షణ



మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :భక్తులు, ఉత్సవ కమిటీల సహకారంతో నవరాత్రి ఉత్సవాలు విజయవంతం పోలీస్ కమిషనర్ సునీల్ దత్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య భక్తుల భద్రతకు పటిష్ట ఏర్పాట్లతో ప్రశాంతంగా గణేష్ నిమజ్జన వేడుకలుగణేష్ నవరాత్రి ఉత్సవాలను తొమ్మిది రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికార యంత్రాంగం, పోలీస్ శాఖకు సహకరించిన భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ధన్యవాదాలు తెలిపారు. భక్తుల సమన్వయం, ఉత్సవ కమిటీల సహకారం, వివిధ శాఖల అధికారుల భాగస్వామ్యంతో గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు ఆయన అన్నారు.బుధవారం స్థానిక ముస్తఫానగర్ చౌరస్తా వద్ద గణేష్ నిమజ్జన శోభాయాత్రను పోలీస్ కమిషనర్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక మంత్రుల ఆదేశాల మేరకు గణేష్ నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా ముందస్తు ప్రణాళికతో వివిధ శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.నిమజ్జనం కోసం ప్రత్యేక ఘాట్ సిద్ధం చేసినట్లు తెలిపారు. నిమజ్జన ప్రక్రియ సజావుగా సాగేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని, అవసరమైన మౌళిక సదుపాయాలు, భద్రతా చర్యలు, ప్రజలకు మార్గనిర్దేశం చేసే ఏర్పాట్లపై దృష్టి సారించినట్లు వివరించారు.గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణలో ప్రజా ప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారులు చురుగ్గా పాల్గొంటూ తమ సహకారం అందించారని అన్నారు. ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ, పోలీస్ శాఖ సూచనలను పాటించిన భక్తులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.నిమజ్జనం పూర్తయ్యే వరకు అధికారులు, సిబ్బంది, పోలీసుల నిరంతర పర్యవేక్షణ తోగణేష్ విగ్రహాల నిమజ్జన ప్రక్రియ పూర్తయ్యే వరకు యంత్రాంగం నిరంతరం అందుబాటులో ఉంటుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు సురక్షితంగా తమ ఇళ్లకు చేరుకునే వరకు అవసరమైన భద్రతా పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. రాత్రంతా, నిమజ్జన ప్రక్రియ పూర్తయ్యే వరకు పరిస్థితులను పర్యవేక్షిస్తూ పోలీసు సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు.శోభాయాత్రలో పాల్గొనే భక్తులు, నిర్వాహకులు పోలీసు శాఖ సూచనలు, నిబంధనలు పాటించాలని కోరారు. శోభాయాత్రలో క్రమశిక్షణ పాటిస్తూ, ఇతరులకు ఇబ్బందులు కలగకుండా సహకరించాలని సూచించారు. నిమజ్జన సమయంలో అప్రమత్తంగా వ్యవహరించి, చిన్నారులు, వృద్ధులు, మహిళల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని విజ్ఞప్తి చేశారు.ప్రజలందరూ సమన్వయంతో వ్యవహరించి, నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా, విజయవంతంగా పూర్తి చేసుకునేందుకు సహకరించాలని వారు కోరారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు వెంటనే సంబంధిత సిబ్బంది దృష్టికి తీసుకురావాలని సూచించారు.గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణలో ఉత్సవ కమిటీలు, భక్తులు అందించిన సహకారం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఉత్సవాల సందర్భంగా ప్రజలు పరస్పర సహకారంతో వ్యవహరించడం ద్వారా సోదరభావం, సామాజిక సమైక్యతను మరింత బలోపేతం చేయవచ్చని తెలిపారు.నిమజ్జన వేడుకలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. పోలీస్ శాఖ, మునిసిపల్ అధికారులు, ఇతర సంబంధిత విభాగాలు సమన్వయంతో పనిచేస్తూ నిమజ్జన ప్రక్రియ సజావుగా సాగేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.అనంతరం ధంసలాపురం చెరువు వద్ద తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న గణేష్ నిమజ్జన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు, భక్తుల రాకపోకలు, శోభాయాత్ర నిర్వహణ, భద్రతా చర్యలను వారు స్వయంగా పర్యవేక్షించి, నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్తంభాద్రి ఉత్సవ సమితి ప్రెసిడెంట్ వినోద్ లహోటి, వర్కింగ్ ప్రెసిడెంట్ జి. విద్యాసాగర్, జనరల్ సెక్రటరీ కె. జయపాల్ రెడ్డి, కన్వీనర్ కన్నం ప్రసన్న కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ అల్లిక అంజయ్య, ట్రెజరర్ ఎం. శ్రీహరి, సెక్రటరీ డోవలె సాయికిరణ్, వివిధ శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# నిమజ్జన మార్గాల్లో ట్రాఫిక్, ప్రజల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మంగణేష్ నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశించారు.నిమజ్జనం సందర్భంగా పోలీస్ సిబ్బంది విధివిధానాలపై యంయంఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ కీలక సూచనలు చేశారు నిమజ్జన మార్గాల్లో ట్రాఫిక్, జనసమ్మర్ధం, భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతి అధికారి, సిబ్బంది తమకు కేటాయించిన పాయింట్‌లో సమయానికి హాజరై విధులు చేపట్టాలన్నారు.నిమజ్జన మార్గాలు, ప్రధాన కూడళ్లు, సున్నిత ప్రాంతాలు, నిమజ్జన కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.విగ్రహాల ఊరేగింపులు నిర్దేశిత మార్గాల్లోనే సాగేలా చూడాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించాలన్నారు.నిమజ్జన వాహనాలపై అధిక సంఖ్యలో వ్యక్తులు ఎక్కకుండా, ప్రమాదకరంగా ప్రయాణించకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. మద్యం సేవించి ఊరేగింపుల్లో పాల్గొనే వారిపై, డీజేలు, అధిక శబ్దం, రెచ్చగొట్టే నినాదాలు, బాణసంచా వంటి అంశాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులు, దివ్యాంగుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.నిమజ్జన కేంద్రాల వద్ద బారికేడింగ్, లైటింగ్, రక్షణ సిబ్బంది ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయో పరిశీలించాలని అధికారులకు సూచించారు. నీటిలోకి ఎవరూ ప్రమాదకరంగా వెళ్లకుండా నిరంతరం పర్యవేక్షించాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే రెస్క్యూ/మెడికల్ సిబ్బందితో సమన్వయం చేయాలన్నారు. సిబ్బంది ప్రజలతో మర్యాదగా వ్యవహరిస్తూ, అవసరమైన చోట మార్గనిర్దేశం చేస్తూ ప్రజల్లో విశ్వాసం పెరిగేలా విధులు నిర్వహించాలన్నారు. ఏదైనా అవాంఛనీయ సంఘటన చోటుచేసుకుంటే ఆలస్యం చేయకుండా వెంటనే స్పందించి ఉన్నతాధికారులకు సమాచారం అందించాలి.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం, అడిషనల్ డీసీపీ కుమారస్వామి, విజయకుమార్, ఏసీపీ రమణమూర్తి, ఎస్బి ఏసీపీ మహేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు

# చేగుంట ఉచిత కంటి వైద్య శిబిరం



మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా :చేగుంట, సెప్టెంబర్ 23 , చేగుంట పట్టణ కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ ఆధ్వర్యంలో, మేడ్చల్‌కు చెందిన 'ఆక్సివిజన్ లేజర్ కంటి ఆసుపత్రి' సౌజన్యంతో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి ప్రముఖ నేత్ర వైద్య బృందం సభ్యులు డాక్టర్ కృష్ణవేణి, అశ్విన్, వైశాలి, శోభ తదితరులు అత్యాధునిక సాంకేతిక పరికరాలతో గ్రామస్తులకు సమగ్ర కంటి పరీక్షలు నిర్వహించారు. దృష్టి లోపాలు ఉన్నవారికి అవసరమైన వైద్య సలహాలు అందించడంతో పాటు ఉచితంగా ఐ-డ్రాప్స్ పంపిణీ చేశారు. అలాగే సర్పంచ్ సహకారంతో కంటి అద్దాలను 50 శాతం రాయితీపై అందజేశారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్ రఫీ, వార్డు సభ్యులు ఆకుల సుఖేందర్, హరీఫ్‌లు మాట్లాడుతూ.. మానవ శరీరంలో కంటిచూపు అత్యంత కీలకమైనదని, పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలు కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ముందస్తుగా గుర్తించేందుకే సర్పంచ్ చొరవతో ఈ శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామీణ ప్రజల వద్దకే నాణ్యమైన వైద్యాన్ని అందించిన వైద్యులు డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ అశ్విన్, డాక్టర్ వైశాలి, డాక్టర్ శోభలకు, ఆసుపత్రి మార్కెటింగ్ డైరెక్టర్ అజర్‌కు గ్రామ పాలకవర్గం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహంకాళి ఆలయ చైర్మన్ సంద్రుగు సతీష్, వార్డు సభ్యుడు రవి, పంచాయతీ సిబ్బంది తలారి లింగం, షాదుల్లా, శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు 6 గంటలలో 60 గణేష్ మండపాలలో పూజలు నిర్వహించారు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సెప్టెంబర్ 23:సిద్దిపేట పట్టణం లో 60 గణేష్ మండపాల్లో కొలువైన విగ్నేశ్వరున్ని హరీష్ రావు సోమవారం రాత్రి దర్శించుకున్నారు.. నిత్యం ప్రజల మధ్య ఉన్న హరీష్ రావు నిత్యం ప్రజలకు నూతనోత్సాహమే.. సిద్దిపేట పట్టణం లో సోమవారం సాయంత్రం నుండి అర్ధరాత్రి వరకు దాదాపు 6 గంటల పాటు 60 గణేష్ మండపాలను దర్శించుకున్నారు.. ఎక్కడికి వెళ్లిన చిన్న నుండి పెద్ద వరకు.. మహిళలు.. యువత కొత్త ఉత్సాహన్ని నింపారు.. ఒక వైపు ఆధ్యాత్మికం.. మరో వైపు ఆత్మీయ పలకరింపు తో ప్రజా అభిమానాన్ని చాటుకున్నారు హరీష్ రావు .. ప్రజలతో మమైకం కొత్త కాదు కానీ ఆయన ప్రజల్లో ఎప్పుడు నిత్య నూతనోత్సాహం నింపే నాయకుడు అని ఎక్కడికి వెళ్లిన ఏ మండపం వద్ద కు వెళ్లిన యువత.. మహిళలు సెల్ఫీ జోష్ తో సందడి చేశారు.. సిద్దిపేట పట్టణం లో రంగదాంపల్లి, నర్సాపూర్, 17 వార్డ్, వివేకానంద కాలని, భారాహిమాం, రేణుక నగర్, నాసర్ పుర, బూరుగు పల్లి, ఇందిరానగర్, ప్రశాంత్ నగర్, కాళ్ళ కుంట కాలనీ, వడ్డెర కాలనీ, 7 వార్డ్ మారుతీ నగర్, సీతారాం నగర్, భారత్ నగర్, శివాజీ నగర్, హౌసింగ్ బోర్డు కాలనీ, శ్రీనివాస నగర్ లలో కొలువైన విఘ్నేశ్వరులను దర్శించుకుని పూజలు నిర్వహించారు.

# ప్లాస్టిక్ రహిత గ్రామంగా ఇల్లంతకుంటను తీర్చిదిద్దాలి

## ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్ మామిడి రాజు



మన ప్రజాప్రతినిధి/ మనకొండూరు తేదీ 23 సెప్టెంబర్ :ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్ మామిడి రాజు ఆధ్వర్యంలో స్వచ్ఛతహి సేవ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ రహిత సంచులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మామిడి రాజు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి, ప్లాస్టిక్ రహిత గ్రామంగా ఇల్లంతకుంటను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ముఖ్యంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వినియోగించకుండా ప్రత్యామ్నాయ సంచులను ఉపయోగించాలని సూచించారు.అలాగే ప్రతి ఇంట్లో తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి గ్రామపంచాయతీ పారిశుధ్య సిబ్బందికి అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. స్వచ్ఛమైన గ్రామం కోసం ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శశికళ, ఎంపీఓ వహీద్, గ్రామ ఉప సర్పంచ్ ములుగు నాగరాజు శర్మ, వార్డు సభ్యులు మామిడి సుశీల, అంతటి శ్రీకాంత్ గౌడ్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ చంద్రశేఖర్, నాయకులు కొట్టే వెంకన్న, ఏర్రోజ్ రవితేజ దయ్యాల మహేష్, మహిళా సంఘం సభ్యులు అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# పెంచికల్ దిన్నలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక



నేరేడుచర్ల (మన ప్రజాప్రతినిధి దినపత్రిక) పెంచికల్ దిన్న గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశారం మేరకు ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని నేరేడుచర్ల మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు యడవల్లి అరుణ్ మాదిగ అధ్యక్షత వహించగా ఎంఎస్పి జిల్లా నాయకులు నేరేడుచర్ల మండల ఇంచార్జ్ ఎడవల్లి చంద్రయ్య మాదిగ ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఊటుకూరి భార్గవ్ సైదులు, కందుల రవి, సిద్ధపంగ సైదులు ఎడవల్లి నరేష్, కందుల ప్రవీణ్ ఎడవల్లి నాగరాజ్ ఈ కమిటీని ఎన్నుకున్నారు.ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు పాలారపు నరేష్, అధికార ప్రతినిధి దుబాసి జితిన్, ప్రధాన కార్యదర్శి మాసారపు రాజేష్, ఉపాధ్యక్షులు ఎడవల్లి వెంకటేష్, కోశాధికారి మురుకునూతల నాగరాజు, కార్యదర్శులు కందుల సురేష్,వల్లదాసు పవన్, సిద్ధపంగా వెంకటేష్, సహాయ కార్యదర్శి ఆరే కంటి ప్రమోద్, విద్యాసాగర్,రంజిత్, కార్యవర్గ సభ్యులు సైదులు అభి రాములు చిలక సైదులు జి సైదులు మట్టయ్య వలదాసు సైదులు పాల్గొన్నారు

## చెరుకుపల్లి వంశీ సేవలు అభినందనీయం యువ కిరణం..సేవా శిఖరం



చిలుకూరు (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక )ఆచార్యులగూడెంలో దాత చెరుకుపల్లి వంశీ అద్వితీయ సేవా యజ్ఞం:గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహిళలకు ఉచిత చీరల పంపిణీ చేయడం జరిగింది అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించగా దాతృత్వంలో 'అభినవ కర్ణుడు'గా నిలిచిన యువ నాయకుడు చెరుకుపల్లి వంశీఆచార్యులగూడెం:"ధనమున్న వాడు కాదు .. దానగుణం ధర్మ గుణమున్న వాడే అసలైన దాత" అని నిరూపిస్తూ, ఆచార్యులగూడెం గ్రామంలో అద్వితీయమైన సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గ్రామంలో భక్తిశ్రద్ధలతో సాగుతున్న వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా, క్షేత్రస్థాయిలో పేద పక్షపాతిగా నిలబడి తన దాతృత్వంతో గ్రామ ప్రజల హృదయాలను గెలుచుకున్నారు. ఆచార్యులగూడెం అంబేద్కర్ యూత్ గణేష్ భక్తులకు, స్థానిక మహిళలకు ఆయన చేతుల మీదుగా జరిగిన ఉచిత చీరల పంపిణీ కార్యక్రమం నియోజకవర్గంలోనే ఒక మైలురాయిగా నిలిచింది.ధారణంగా పండుగ వస్తే సొంత కుటుంబం గురించి ఆలోచించే ఈ రోజుల్లో.. సమాజమే తన కుటుంబం, ప్రజల ఆకలి, ఆనందాలే తన శ్వాసగా భావించి చెరుకుపల్లి వంశీ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పండుగ పూట ఏ ఒక్క తల్లి కూడా నిరాశతో ఉండకూడదనే ఉదాత్తమైన సంకల్పంతో, తన స్వంత నిధులను వెచ్చించి ఆచార్యులగూడెం మహిళా భక్తులకు చీరలను కానుకగా అందించి "అభినవ కర్ణుడు" గా నిలిచారు.బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కేవలం మాటల్లో కాకుండా, చేతల్లో చూపిస్తూ సమాజంలోని అణగారిన వర్గాలకు ఆయన అందిస్తున్న అండ అజరామరమని స్థానికులు కొనియాడారు."ఆపదలో ఉన్నవారికి చేతనైన సహాయం చేయడమే మానవ జన్మకు సార్థకత" అని నమ్మి, యువతకు రోల్ మోడల్‌గా నిలుస్తూ, ఆచార్యులగూడెం ప్రాంతంలో సేవా విప్లవానికి తెరలేపిన చెరుకుపల్లి వంశీ సేవా ప్రస్థానం ఇలాగే నిరంతరం కొనసాగాలని, ఆయన కీర్తి దశదిశలా వ్యాపించాలని గ్రామ ప్రజలు, యువత ఆకాంక్షించారు

## మేయర్ పీఠంపై ఆసక్తికర చర్చ...

### నరసాపురంలో మునిసిపల్ రాజకీయాల్లో ఆశావహుల హడావిడి..




నరసాపురం సెప్టెంబర్ 23 మన ప్రజా ప్రతినిధి: నరసాపురం నియోజకవర్గంలో మున్సిపల్ రాజకీయాల్లో మేయర్ పీఠంపై ఆసక్తికరసత్య మొదలైంది. పలువురు ఆశావాహులు మేయర్ పదవిపై ఆసక్తి చూపుతున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతుంది. దీంతో పట్టణ రాజకీయాలు క్రమంగా లేవనెత్తుతున్నాయి. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ రిజర్వేషన్ తదితరాంశాలపై అధికారిక స్పష్టత రావలసి ఉన్నప్పటికీ వివిధ పార్టీల్లో ఆశావహులు తమ రాజకీయ బలబలాలను సమీకరించుకుని ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. ప్రజల్లో పరిచయం స్థానిక రాజకీయ అనుభవం పార్టీ పరంగా ఉన్న బలశీ వంటి అంశములను ఆశావాహులు తమకు అనుకూలంగా మనసుకునే ప్రయత్నాల్లో ఉన్నట్లు సమాచారం. ఇది ఇలా ఉండగా మునిసిపాలిటీల్లో చైర్పర్సన్ పదవులకు ప్రత్యక్షత ఎన్నికలు నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబరు 5న ఎన్నికల నిబంధనలు జారీ చేసింది. నరసాపురం మున్సిపాలిటీకి సంబంధించిన మాస్టర్ ప్లాన్ అని కూడా ప్రభుత్వం ఇటీవల ఆమోదించింది. అధికారిక ఎన్నికల ప్రకటన వెలువడిన తర్వాతే మేయర్ చైర్పర్సన్ పదవికిసంబంధించి పూర్తి రాజకీయ సమీకరణాలు స్పష్టమయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం ఎవరికీ అవకాశం దక్కుతుందని దానిపై జరుగుతున్న చర్చలు రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

## నా శ్వాస ఉన్నన్ని రోజులు ప్రజలకు సేవ చేస్తా...
## సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సెప్టెంబర్ 23 సిద్దిపేట:నా శ్వాస ఉన్నన్ని రోజులు కులశీ, మతం అని చూడకుండా ప్రజలకు సేవ చేస్తా అని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేట పట్టణంలో 8.9.10 వార్డులలో గణపతులను సందర్శించి మండపాల నిర్వాహకులు, యువత, భక్తులతో కలిసి ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో 400 మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ కులం మతాలకు ప్రతీకగా సిద్ధిపేట విరాజిల్లుతుంది అని వినాయక చవితి ఉత్సవాలు భక్తి విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తాయి అని అన్నారు. గణేష్ మండపాలు కేవలం పూజా కార్యక్రమాలకే పరిమితం కాకుండా ప్రజల మధ్య ఐక్యత సోదరభావం పెంపొందించే వేదికలుగా నిలువాలి అని అన్నారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా యువత చూపుతున్న ఉత్సాహం అభినందనీయం అని అయితే ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో అందరి సహకారంతో నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మండపాల వద్ద భక్తుల రద్దీ దృష్ట్యా తాగునీరు విద్యుత్ పారిశుధ్యం భద్రత వంటి అంశాలపై నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి అని వీలైనంత వరకు పర్యావరణహిత పద్ధతుల్లో ఉత్సవాలను నిర్వహించాలి అని అన్నారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పరస్పర సహకారంతో ముందుకు సాగాలి అని అన్నారు. వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి అని ప్రతి కుటుంబంలో ఆనందంగా ఉండాలి అని అన్నారు. గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న మండపాల నిర్వాహకులు యువకులను భక్తులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్యాదారి మధు గయాజుద్దీన్ విజయ్ డానియల్ నజ్జు సతీష్ కుమార్ సాయిల్ రవి తేజ తదితరులు పాల్గొన్నారు.

## పాత స్థలంలోనే తహసీల్దార్ కార్యాలయ నూతన భవనం నిర్మించాలి



మఠంపల్లి: (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక )మఠంపల్లి మండల తహసీల్దార్ కార్యాలయ నూతన భవనాన్ని ప్రస్తుతం ఉన్న పాత కార్యాలయ స్థలంలోనే నిర్మించాలని ప్రజా సంఘాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులు ఈ మేరకు తహసీల్దార్ హిమబిందు కి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం నూతన తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి సరైన రహదారి సౌకర్యం లేని ప్రాంతాన్ని పరిశీలిస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఆ ప్రాంతంలో ఇటుక బట్టీలు, వైన్‌షాప్ తదితరాలు ఉండటంతో పాటు రాకపోకలకు ఇబ్బందులు ఉన్నాయని పేర్కొన్నారు. అక్కడ కార్యాలయం నిర్మిస్తే ప్రజలు, మహిళలు, వికలాంగులు, వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని తెలిపారు.కావున ప్రతిపాదిత స్థలంలో భవన నిర్మాణ ఏర్పాట్లను తక్షణమే నిలిపివేసి, ప్రస్తుతం ఉన్న పాత కార్యాలయ స్థలంలోనే అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని నిర్మించాలని వారు తహసీల్దార్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో బీసీఎస్సీఎస్టీ సూర్యాపేట జిల్లా నాయకులు జాల కిరణ్ యాదవ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కాంపాటి సందీప్, బాలు నాయక్, నందిపాటి సోమయ్య, ఆరాల సైదులు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## చర్లపల్లి జైలులో న్యాయ అవగాహన కార్యక్రమం



ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా చెర్లపల్లి పరిధిలోఆర్థిక స్థోమత లేకున్నా న్యాయం దూరం కాదు..ఉచిత న్యాయ సేవలపై అవగాహనఆర్థిక ఇబ్బందులతో న్యాయ సహాయం పొందలేని పేదలు, బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సేవలపై అవగాహన కల్పించేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ( డి ఎల్ఎస్ఏ),మేడ్చల్‌మల్కాజిగిరి ఆధ్వర్యంలో చర్లపల్లి సెంట్రల్ జైలులో లీగల్ హెల్ప్ డెస్క్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ రవి రాజ్ రాథోడ్ కీలక పాత్ర పోషిస్తూ పాల్గొన్నారు.జైలు వద్ద ములాఖత్ కోసం వచ్చిన కుటుంబ సభ్యులకు రవి రాజ్ రాథోడ్ న్యాయపరమైన హక్కులు, ఉచిత న్యాయ సహాయం పొందే విధానం, బెయిల్, అప్పీల్ వంటి అంశాలపై సవివరంగా అవగాహన కల్పించారు. ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ న్యాయ సేవలు ఉచితంగా అందుబాటులో ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.డబ్బు లేకపోవడం వల్ల ఎవరికీ న్యాయం దూరం కాకూడదు అనే లక్ష్యంతో ప్రజల్లో న్యాయ హక్కులపై అవగాహన పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని రవి రాజ్ రాథోడ్ అభిప్రాయపడ్డారు. ప్రజలకు న్యాయంపై అవగాహన కల్పించడం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు న్యాయ సహాయం అందేలా చూడటం తన బాధ్యతగా భావిస్తూ, ఆయన నిరంతరం ప్రజా సమస్యలపై కృషి చేస్తున్నారని కార్యక్రమంలో పాల్గొన్నవారు పేర్కొన్నారు.ప్రజల సమస్యలను తెలుసుకుని, వారి హక్కుల సాధన కోసం సరైన న్యాయపరమైన మార్గాలను తెలియజేయడంలో రవి రాజ్ రాథోడ్ చేస్తున్న కృషి ఇలాగే కొనసాగుతుందని కార్యక్రమంలో ఈ సందర్భంగా తెలియజేశారు.

## చుట్టూ సిమెంట్ పరిశ్రమలే... స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు ఎక్కడ?



మఠంపల్లి: (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక )మండల పరిధిలో అనేక సిమెంట్ పరిశ్రమలు ఉన్నప్పటికీ స్థానిక యువతకు ఆశించిన స్థాయిలో ఉద్యోగ అవకాశాలు లభించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ప్రాంత సహజ సంపద, వనరులను వినియోగిం చుకుంటూ సిమెంట్ పరిశ్రమలు అభివృద్ధి చెందుతున్నప్పటికీ, స్థానిక ప్రజలు మాత్రం కాలుష్యం, ఆరోగ్య సమస్యలు, ఉపాధి కొరత వంటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని యువత, ప్రజా సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మఠంపల్లి మండలంలో బీటెక్, ఎంటెక్, డిప్లొమా, డిగ్రీ తదితర విద్యార్హతలు కలిగిన అనేక మంది యువత ఉన్నారు. తమ ప్రాంతంలోనే పరిశ్రమలు ఉండటంతో తమకు ఉద్యోగాలు లభిస్తాయని ఎంతో ఆశతో ఎన్నో ఇబ్బందులను భరిస్తున్నామని వారు చెబుతున్నారు. అయితే పరిశ్రమల యాజమాన్యాలు స్థానిక యువతకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆరోపిస్తున్నారు.స్థానికంగా ఉన్న కొందరు రాజకీయ నాయకుల అండదండలతో పరిశ్రమల యాజమాన్యాలు స్థానిక ప్రజా సమస్యలు, యువత ఉపాధి, మండల అభివృద్ధి అంశాలను పట్టించుకోవడం లేదని ప్రజా సంఘాలు విమర్శిస్తున్నాయి. స్థానిక యువత తమ సమస్యలపై ప్రశ్నించినా వారికి సరైన స్పందన లభించడం లేదని ఆరోపణలు ఉన్నాయి.స్థానికులకు ఉద్యోగాల్లో ప్రాధాన్యత ఇవ్వాలన్న ప్రధానమైన డిమాండ్ ఉన్నదని ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన స్థానిక యువతకు పరిశ్రమల్లో తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇతర ప్రాంతాల వారికి ఉద్యోగాలు కల్పిస్తూ, స్థానికులకు మాత్రం అవకాశాలు ఇవ్వకపోవడం వల్ల నిరుద్యోగ యువత తీవ్ర నిరాశకు గురవుతున్నారని ప్రజా సంఘాల నాయకులు పేర్కొంటున్నారు.అదేవిధంగా పరిశ్రమల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన కొంతమంది కార్మికులు ఏళ్ల తరబడి పనిచేస్తున్నప్పటికీ ఉద్యోగ భద్రత, ఇతర ప్రయోజనాల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపిస్తున్నారు. దీనిపై పరిశ్రమల యాజమాన్యాలు స్పష్టత ఇవ్వాలని వారు కోరుతున్నారు.జాబ్ మేళాపైనా స్పష్టత ఇవ్వాలిమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో మఠంపల్లి ప్రాంతంలోని సిమెంట్ పరిశ్రమలు ఎన్ని పాల్గొన్నాయి? స్థానికంగా ఎంతమంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు? ఎంతమంది ఎంపికయ్యారు? అనే వివరాలను ప్రజలకు వెల్లడించాలని యువత డిమాండ్ చేస్తోంది.పరిశ్రమల యాజమాన్యాలు స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు, స్థానికంగా పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి. పరిశ్రమల వల్ల స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న కాలుష్య సమస్యలు, ఆరోగ్య ఇబ్బందులు, ఉపాధి సమస్యలపై అధికారులు సమగ్రంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.జేఏసీ ఏర్పాటు చేసి ఉద్యమం చేపడతాంస్థానిక ఎస్సీ, ఎస్టీ, బీసీ యువతకు పరిశ్రమల్లో న్యాయమైన ఉద్యోగ అవకాశాలు కల్పించకపోతే త్వరలో యువత, ప్రజా సంఘాలను కలుపుకొని జేఏసీ ఏర్పాటు చేసి ప్రజా ఉద్యమాన్ని చేపడతామని నాయకులు హెచ్చరించారు. పరిశ్రమలు తమ సామాజిక బాధ్యతను గుర్తించి స్థానిక ప్రజలు, యువత ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరుతున్నారు.స్థానిక యువతకు ఉద్యోగాలు, స్థానిక కార్మికులకు ఉద్యోగ భద్రత, కాలుష్య నియంత్రణ, పరిశ్రమల సామాజిక బాధ్యతపై అధికారులు స్పష్టమైన చర్యలు తీసుకోవాలని మఠంపల్లి యువత డిమాండ్ చేస్తోంది.

## మెగా ఆరోగ్య వెల్నెస్ – బొడ్డుపల్లి అనిల్–పావని కుటుంబం ఆధ్వర్యంలో పదో రోజు భారీ అన్నదాన కార్యక్రమం



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక : సెప్టెంబర్ 23, గుర్రంపోడు :నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం చామలేడు గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ ఉమామహేశ్వర దేవాలయం లో శ్రీశ్రీశ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మిక శోభతో అత్యంత వైభవంగా సాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా పదవరోజు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని గ్రామ ప్రజల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చామలేడు గ్రామానికి చెందిన ప్రముఖ విగ్రహదాత, అన్నప్రసాద దాతలైన బొడ్డుపల్లి అనిల్ – పావని కుటుంబ సభ్యులు (బొడ్డుపల్లి అంజమ్మ – కీ.శే. నరసింహ) – మెగా ఆరోగ్య వెల్నెస్ (నల్గొండ) సంస్థ సంయుక్తంగా ముఖ్య నిర్వాహకులుగా వ్యవహరించారు. బొడ్డుపల్లి అనిల్–పావని కుటుంబ మెగా ఆరోగ్య వెల్నెస్ ప్రతినిధులు కలిసి శ్రీ ఉమామహేశ్వర దేవాలయం ప్రాంగణంలో కొలువైన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు కొప్పోజు నాగరాజు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు, గ్రామ ప్రజలందరికీ పెద్ద ఎత్తున అన్నప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా దాత బొడ్డుపల్లి అనిల్ మాట్లాడుతూ... తమ చామలేడు గ్రామంలో, పురాతనమైన శ్రీ ఉమామహేశ్వర దేవాలయం లో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేసే భాగ్యం కలగడం తన పూర్వజన్మ సుకృతమని అన్నారు. భక్తిభావంతో పాటు సమాజంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలనే ఉద్దేశంతోనే మెగా ఆరోగ్య వెల్నెస్ సంస్థతో కలిసి సంయుక్తంగా ఈ అన్నదాన సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన వివరించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామ పెద్దలకు, యువకులకు, భక్తులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ ప్రజల శ్రేయస్సును కాంక్షిస్తూ భక్తిభావంతో పాటు సామాజిక బాధ్యతగా బొడ్డుపల్లి అనిల్–పావని కుటుంబం, మెగా ఆరోగ్య వెల్నెస్ సంస్థ ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల చామలేడు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.